క్లుప్తంగా

కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిని గెలిపించాలి

మరికల్: కాంగ్రెస్ పార్టీ బలపర్చిన ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డిని భారీ మేజార్టీతో గెలిపించాలని సీపీఐ మండల ప్రధాన కార్యదర్శి రాము అన్నారు. మండలంలోని తీలేర్‌లో శనివారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మండలంలోని ప్రతి గ్రామంలో సీపీఐ ఆధ్వర్యంలో ప్రచార యాత్రను నిర్వహించి వంశీచంద్‌రెడ్డి గెలుపునకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో సీపీఐ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కూలీలకు ఓఆర్‌ఎస్ పంపిణీ



మాగనూర్: గతవారం రోజులుగా ఎండ తీవ్రత పెరగడంతో ఉపాధి కూలీలు ఎండకు తీవ్ర ఇబ్బందులు పడుతుండటంతో ఎంపీడీవో జైపాల్‌రెడ్డి ఆదేశాలతో ఇన్‌చార్జి ఏపీఓ హర్షవర్ధన్ అమ్మపల్లిలో వారికి ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. దీనిని కూలీలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మేటి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శనిత్రయోదశి పూజలు



నారాయణపేట రూరల్: పట్టణంలోని సుభాష్ రోడ్డులో శనీశ్వర ఆలయంలో శనివారం శని త్రయోదశి పూజలను ఘనంగా నిర్వహించారు. స్వామివారి మూలవిరాట్‌కు అర్చకుల ఆధ్వర్యంలో తైలాభిషేకం నిర్వహించారు. నల్లటి వస్త్రాలు సమర్పించి పుష్పాలంకరణ చేపట్టారు. మహామంగళహారతి నిర్వహించి భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు.

ఉచితంగా రాగి అంబలి పంపిణీ



నారాయణపేట రూరల్: పట్టణంలోని చౌకిసెంటర్‌లోని టీస్టాల్ యజమాని ఉచితంగా రాగి అంబలి పంపిణీ కేంద్రాన్ని శనివారం ప్రారంభించారు. కొండోళ్ల ప్రభావతి, ఆంజనేయులు దంపతులు వేసవి దృష్ట్యా బాటసారులకు ఉచితంగా అంబలి అందించాలని నిర్ణయించారు. ఈ మేరకు తొలిరోజు పలువురికి ఉచితంగా అందించారు. కార్యక్రమంలో శ్రీను, కృష్ణ, నాగప్ప, సాయి, చాంద్‌పాషా పాల్గొన్నారు.

ముగిసిన వీధి నాటకం



మద్దూరు: మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో పాతబస్టాండ్ ఆంజనేయ స్వామి భక్తసమాజం ఆధ్వర్యంలో నిర్వహించిన 'శ్రీ పోతులూరి వీరబ్రహ్మం జీవిత చరిత్ర' వీధి నాటకం శనివారం ముగిసింది. ఐదురోజులపాటు అచ్చంపల్లి హన్మంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన వీధి నాటకం వీరబ్రహ్మం సమాధిలో ముగిసింది. కార్యక్రమంలో గోపాల్, విజయ్, బాజరప్ప, తిరుమలప్ప, నర్సింహులు, రాములు, అంజిలప్ప, వెంకటప్ప, బాలప్ప, హన్మప్ప పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

మద్దూరు: కొత్తపల్లి మండలంలోని గోకుల్‌నగర్ 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో ఆదివారం విద్యుత్ అంతరాయం ఉంటుందని విద్యుత్ ఏఈ కిరణ్‌కుమార్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా ఆదివారం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1గంటల వరకు విద్యుత్ సరఫరా సబ్‌స్టేషన్ పరిధిలోని ఆయా గ్రామాల్లో నిలిపివేయనున్నట్లు తెలిపారు.

నేడు బీజేపీ మండల సమావేశం

మక్తల్: పట్టణంలో ఈనెల 7న వట్టెం రవికన్వేన్షన్ హాల్‌లో బీజేపీ మండలస్థాయి కార్యకర్తల సమావేశాన్ని నిర్వహిస్తున్న రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యుడు కొండయ్య విలేకరులకు తెలిపారు. ఈ సమావేశానికి పాలమూరు ఎంపీ అభ్యర్థి డీకే అరుణమ్మ, ఇతర రాష్ట్ర నాయకులు హాజరవుతారన్నారు. మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఉపాధి పనుల్లో వసతులు కరువు

- మండుటెండల్లో కూలీలు
- అందుబాటులో లేని మెడికల్ కిట్లు
- పట్టించుకుని అధికారులు, ప్రజాప్రతినిధులు



అమ్మపల్లిలో ఎండలో పనులు చేస్తున్న కూలీలు

మాగనూర్: ఉపాధిహామీ కూలీలకు పని ప్రదేశాల్లో ప్రభుత్వం కల్పించాల్సిన వసతులు ఎక్కడ కానరావడం లేదు. మండలంలోని 19గ్రామ పంచాయతీల్లో ఉపాధిహామీ పథకంలో పనిచేస్తున్న కూలీలు మండుటెండల్లో అల్లాడి పోతున్నారు. చట్టం ప్రకారం వేసవికాలంలో పనిచేసేచోట కూలీలకు వసతులు కల్పించాలి. ఎండలో పనులు చేసేవారు కాసేపు సేద తీరడానికి టెంట్లు ఏర్పాటు చేయాలి. కూలీలకు మజ్జిగ, మంచినీరు అందించాలి. కానీ ఇవేమి లేవు. గత కొద్దిరోజులుగా ఎండలు తీవ్రమవుతున్నాయి. అయినా అధికారులు కూలీలకు సౌకర్యాలు కల్పించాలని అనుకోవడం లేదు. ప్రభుత్వం ఉపాధిహామీ కూలీలకు అన్నీ సదుపాయాలు కల్పించాలని కూలీలు కోరుతున్నారు.

పెరగనున్న కలీల సంఖ్య..

మండలంలోని 19గ్రామాల్లో మొత్తం 6796జాబ్‌కార్డులుండగా, 12317మంది కూలీలు ఉన్నారు. ప్రస్తుతం ఏప్రిల్ రెండోవారంలో ప్రతిరోజు 1500 నుంచి 1800ల మంది కూలీలు ఉపాధిహామీ పనులకు వస్తున్నారని, ఈ నెలఖారు వరకు ప్రతిరోజు



చెట్ల కింద సేదతీరుతున్న కూలీలు

4వేల నుంచి 5వేల మంది వరకు కూలీలు పనులకు వచ్చే అవకాశం ఉందని సంబంధిత అధికారులు చెబుతున్నారు.

సదుపాయాలు నిల్..

ఉపాదిహామీ పనులు జరిగే ప్రదేశంలో కూలీలకు మెడికల్ కిట్లు, ఎండ తీవ్రతకు సేదతీరేందుకు టెంట్లు, గుడారాలు, తాగునీటి సుపాయం కల్పించాల్సి ఉంటుంది. కాని కేవలం తాగునీటి వసతి మాత్రమే ఏర్పాటు చేసి మిగతావి సదుపాయాలు కల్పించకపోవడంతో కూలీలు పనులకు వెళ్లాలంటేనే జంకుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఉపాధి కూలీలకు పని ప్రదేశాల్లో అన్ని సదుపాయాలు కల్పించాలని కూలీలు కోరుతున్నారు.

ఇబ్బందులు తొలగించాలి



వేసవి కాలం కూలీలు పనులు చేయాలంటేనే ఇబ్బంది ఉంటుంది. పని ప్రదేశాల్లో టెంట్లు, మంచి నీటి సదుపాయం, మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలి. కూలీల ఇబ్బందులను తొలగించాలి.

– రాజప్ప వడ్వాట్, ఉపాధిహామీ కూలి.

ఎండలు తీవ్రంగా ..



ప్రస్తుతం ఏప్రిల్ నెల మొదలు కావడంతో ఎండల తీవ్రత అధికంగా ఉంది. అధికారులు ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉన్న.. ఆలోచించక పోవడం చాలా ఇబ్బందిగా ఉంది. పని ప్రదేశాల్లో అధికారులు కూలీలకు కావాల్సిన వసతులు కల్పించాలి.

– బసంత్‌రెడ్డి, వడ్వాట్

సదుపాయాలు కల్పిస్తాం..



పని ప్రదేశాలల్లో టెంట్, మెడికల్ క్యాంపు సౌకర్యాలు లేని మాట వాస్తావమే. ఈ విషయంపై ఉన్నాతాధికారులు దృష్టికి తీసుకువెళ్లి ఉపాధి కూలీలకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తాం. ఇప్పటికే ఓఆర్‌ఎస్ ప్యాకెట్ల పంపిణీ చేస్తున్నాం.

– హర్షవర్ధన్, ఇన్‌చార్జి ఏపీఓ మాగనూర్

రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం

మక్తల్: కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి డిమాండ్‌చేశారు. శనివారం మాజీ సీఎం కేసీఆర్ పిలుపు మేరకు రైతుల సమస్యలపై ఆయన ఆదేశాల మేరకు తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సువర్ణరాజుకు రైతు సమస్యలపై వినతిపత్రాన్ని అందజేశారు. ఈ మేరకు.. ఆయన మాట్లాడుతూ.. మాయ మాటలు చెప్పి, గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం.. రైతులను మోసం చేస్తోందన్నారు. ప్రాజెక్టులలో నీళ్ల ఉన్నా రైతుల పంటలకు నీళ్ల ఇవ్వకుండా ద్రోహం చేస్తున్నారని ఆరోపించారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా అమలు చేయడంతో పాటు వరిధ్యాన్యానికి రూ. 500 బోనస్, వ్యవసాయ కూలీలకు రూ. 12వేలు, పంటలు నష్టపోయిన రైతులకు ఎకరా రూ. 25,000 చెల్లించాలని డిమాండ్‌చేశారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అక్రమ కేసులు బనాయిస్తున్నారని.. కేసులకు భయపడే ప్రసక్తే లేదన్నారు. నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా అక్రమ దందాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ నర్సింహాగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు అమరేందర్‌రెడ్డి, చిన్నహన్మంతు, జుట్లశంకర్, లక్ష్మారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, అన్వర్, మైమూద్, అశిరెడ్డి, ఈశ్వర్, మహేశ్వర్‌రెడ్డి, అనంద్, శివారెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

రైతు చట్టాలపై అవగాహన



రుద్రసముద్రంలో మాట్లాడుతున్న దత్తాత్రేయ

మక్తల్: మండలంలోని రుద్రసముద్రంలో శనివారం రైతు చట్టాలపై అవగాహన నిర్వహించారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు.. డిప్యూటీ డిఫెన్స్ కౌన్సిల్ డి. దత్తాత్రేయ మాట్లాడుతూ.. రైతులు ఫర్టిలైజర్ షాపులలో మందులు, విత్తనాలు, క్రిమిసంహారక మందులు కొనుగోలు చేసేటప్పుడు రసీదులు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. కొనుగోలు చేసిన విత్తనాలు సక్రమంగా మొలకెత్తకుండా ఉంటే వ్యవసాయాధికారికి దర ఖాస్తు చేసుకోవాలన్నారు. వినియోగదారుల ఫోరంను ఆశ్రయించి నష్టపరిహారం పొందొచ్చన్నారు. న్యాయం సహాయంకోసం 15100 నంబర్‌కు కాల్ చేయాలన్నారు. ఏఓ మిథున్ చక్రవర్తి, ఏఈఓ శివకుమార్, ఎంపీటీసీ వెంకటయ్య, న్యాయవాది సురేందర్, కార్యదర్శి శరత్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం పట్టివేత

ధన్వాడ: మండలంలోని పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాలిలా.. పెద్దజట్రం గ్రామానికి చెందిన నరసింహ అనేవ్యక్తి ధన్వాడ నుంచి 14.64 లీటర్ల మద్యాన్ని తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. దాదాపు వాటి విలువ రూ.7460 ఉంటుందన్నారు. ఎన్నికలకోడ్ ఉన్నందున అక్రమ మద్యం తరలింపుపై కేసునమోదు చేసినట్లు ఎస్ఐ రమేష్ తెలిపారు.

అలరించిన విజ్ఞానమేళ

అమరచింత: పట్టణంలోని డీఎంఆర్ఎం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శనివారం నిర్వహించిన విజ్ఞాన మేళ కార్యక్రమం పలువురిని ఆకట్టుకుంది. మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ, జిల్లా సెక్టోరియల్ అధికారి యుగేంధర్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన వివిధ ప్రాజెక్టు పనితీరును పరిశీలించారు. అనంతరం ప్రతిభ చూపిన వారికి బహుమతి అందించారు. ఎంఈఓ భాస్కర్ సింగ్, ఎస్ఐ సురేష్ కుమార్, హెచ్ఎం బాలస్వామి, స్వామి పాల్గొన్నారు.



పాఠశాలలో వాటర్ బెల్ అమలు



వాటర్ బెల్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఉపాధ్యాయ బృందం

కోస్గి: మండల పరిధిలోని ముశ్రీఫా జెడ్పీ ఉన్నత పాఠశాలలో వాటర్‌బెల్ పేరుతో కార్యక్రమం ప్రారంభించి విద్యార్థులకు తాగునీరు అందిస్తున్నారు. పాఠశాల సోషల్ ఉపాధ్యాయుడు రాజశేఖర్‌మూర్తి సొంత ఖర్చులు వెచ్చించి మినరల్ వాటర్‌తోపాటు మట్టి కుండలు ఏర్పాటు చేయించారు. పాఠశాలలో ఉదయం 8గంటల నుంచి 12:30 గంటల వరకు మూడుసార్లు నీరు తాగే అవసరం గుర్తుచేస్తూ వాటర్ బెల్ మోగిస్తున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచనల మేరకు మధ్యాహ్నం వరకు ప్రతి విద్యార్థి కనీసం 1.5 లీటర్ల నీరు త్రాగేలా ఉపాధ్యాయులు పర్యవేక్షిస్తున్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం బాలకృష్ణ, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

వాటర్ ఫిల్టర్ అందజేత



వాటర్ ఫిల్టర్ వితరణ చేస్తున్న సభ్యులు

మాగనూర్: మండలంలోని నేరడగం ప్రాథమిక పాఠశాలకు శిక్షణ ఫౌండేషన్ కో –ఆర్డినేటర్ ఆమని ఆధ్వర్యంలో వాటర్ ఫిల్టర్‌ను వితరణ చేశారు. ఈ సందర్భంగా నోడల్ అధికారి వెంకటయ్య మాట్లాడుతూ.. ప్రాథమిక విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాలు పెంపొందడంలో శిక్షణ ఫౌండేషన్ వారు అందించిన అభ్యసన పుస్తకాలు చాలా ఉపయోగపడ్డాయన్నారు. అభ్యసన కార్యక్రమం విజయవంతం చేయడంలో పాఠశాల ఉపాధ్యాయుల కృషి చాలా గొప్పదని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రాములు, ఉపాధ్యాయులు పావని, శ్రీవిద్య, సురేష్, అల్తాఫ్, సీఆర్పీ ఎల్లాగౌడ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ సభకు తరలిన నాయకులు



కోస్గి నుంచి తరలి వెళ్తున్న కాంగ్రెస్ నాయకులు



నర్వ నుంచి

కోస్గి: శనివారం హైదరాబాద్‌లోని తుక్కుగూడలో నిర్వహించిన కాంగ్రెస్ బహిరంగ సభకు పార్టీ శ్రేణులు తరలివెళ్లారు. పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి జెండా ఊపి వాహన శ్రేణిని ప్రారంభించగా నాయకులు, కార్యకర్తలు సభకు వెళ్లారు. టీపీసీసీ సభ్యుడు వార్ల విజయ్ కుమార్, మండల అధ్యక్షుడు రఘువర్ధన్‌రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు బెజ్జు రాములు, శ్రీనివాస్ తరలి వెళ్లారు.

మరికల్: మండలంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. ఈ సభకు పార్టీ జాతీయ నాయకులు రాహుల్‌గాంధీ, ప్రియంక గాంధీతోపాటు మల్లికార్జునఖర్గే, సీఎం రేవంత్ పాల్గొనే సభకు మండలంలోని అన్నిగ్రామాల నుంచి పార్టీ నాయకులు తరలివెళ్లారు. మండల అధ్యక్షుడు వీరన్న, సూర్యమోహన్, హరీష్, రామకృష్ణ, మొగులప్ప, శేఖర్, ఆంజనేయులు పాల్గొన్నారు.

నర్వ: కాంగ్రెస్ సభకు మండలం నుంచి శనివారం కాంగ్రెస్ కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా వాహనశ్రేణిని మండల అధ్యక్షుడు చెన్నయ్యసాగర్ ప్రారంభించారు. తరలిన వారిలో బంగ్లా లక్ష్మీకాంత్‌రెడ్డి, రాయికోడ్ మల్లేష్, నారాయణరెడ్డి, తాయన్నగౌడ్, కృష్ణారెడ్డి, నీరజ్, శ్రీనివాస్ రెడ్డి, శరణప్ప, వివేకవర్ధన్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, రవికుమార్, అయ్యపురెడ్డి, సంజీవరెడ్డి ఉన్నారు.

మాగనూర్: మండలం నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో తరలివెళ్లారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

షీటీమ్స్‌పై అవగాహన కలిగి ఉండాలి



విద్యార్థులతో మాట్లాడుతున్న శ్రీదేవి

నారాయణపేట రూరల్ : మహిళలు తమ రక్షణ కోసం షీ టీమ్స్ ఉంటాయనే విషయంపై అవగాహన కల్గి ఉండాలని షీ-టీం ఏఎస్ఐ శ్రీదేవి అన్నారు. శనివారం పట్టణంలోని శ్రీసాయి స్కూల్ విద్యార్థులకు అవగాహన నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. మహిళలు, బాలికలతో ఎవరైన ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్, ప్రేమ పేరుతో వేధింపులకు పాల్పడితే వెంటనే డయల్ 100, 1930 మహిళా హెల్ప్‌లైన్ నంబర్, 87126 70398కు కాల్‌చేసి ఫిర్యాదు చేయాలన్నారు. సైబర్ నేరాలను అరికట్టడానికి సెల్‌ఫోన్ వినియోగం తగ్గించాలన్నారు. అమ్మాయిలతో పాటు మగపిల్లల్లోను మార్పు రావాలన్నారు. ఆయా కార్యక్రమాల్లో ప్రిన్సిపాల్ బాలప్ప, టీచర్లు, షీటీమ్ సభ్యులు బాలరాజు పాల్గొన్నారు.

సైబర్ నేరగాళ్లపై అప్రమత్తంగా ఉండాలి



మాట్లాడుతున్న ఏఎస్ఐ ఆంజనేయులు

నారాయణపేట రూరల్ : సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతుండటంతో సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏఎస్ఐ ఆంజనేయులు అన్నారు. మండలంలోని పేరపళ్లలో శనివారం పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అపరిచితులపై అప్రమత్తంగా ఉండాలని, తెలియని వారికి సెల్ ఫోన్ ఇవ్వడం చేయరాదన్నారు. అనవసరమైన లింకులు మొబైల్‌కు వస్తే ఓపెన్ చేయొద్దన్నారు. ఎక్కడైన అనుమానం వస్తే వెంటనే టోల్‌ఫ్రీ నంబర్ 193, 100, 112లకు ఫోన్‌చేసి సమాచారం ఇవ్వాలన్నారు. మహిళలు, బాలికలతో ఎవరైన ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్, ప్రేమ పేరుతో వేధింపులకు పాల్పడితే వెంటనే డయల్ 100, మహిళా హెల్ప్ లైన్ నెంబర్ 8712670398కు కాల్‌చేసి ఫిర్యాదు చేయాలన్నారు. కార్యక్రమంలో సురేందర్‌గౌడ్, శేఖర్, రుక్యానాయక్, కళ్యాణి పాల్గొన్నారు.

డీఈఓకు వినతిపత్రం అందజేత



డీఈఓకు వినతిపత్రం అందిస్తున్న ఏబీవీపీ నాయకులు

నారాయణపేట రూరల్ : ఏళ్ల తరబడి ఎంతోమంది క్రీడాకారులకు ఆటలు ఆడేందుకు ఉపయోగపడుతున్న మినీస్టేడియం స్థలంలో ప్రభుత్వ పాఠశాల భవన నిర్మాణం చేపట్టడం సరికాదని ఏబీవీపీ నాయకులు అన్నారు. శనివారం స్థానిక డీఈఓ ఎండీ అబ్దుల్‌ఘనిని కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ.. పట్టణంలో ఉన్న ఆట స్థలం మరో చోటకు తరలించి ఇక్కడ స్కూల్ బిల్డింగ్ నిర్మాణం చేపట్టాలనుకోవడం ఎంతో మంది క్రీడాకారులు ఆటలకు దూరమయ్యే అవకాశం ఉందన్నారు. పట్టణంలోని మరో ప్రభుత్వ స్థలంలో పాఠశాల భవన నిర్మాణం చేపట్టాలని విన్నవించారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ నరేష్, చరణ్, ఇంతియాజ్, వెంకటమరణ, వివేకానంద, సతీష్ పాల్గొన్నారు.

చిన్నారులకు పండ్లు పంపిణీ



నారాయణపేటలో చిన్నారులకు పండ్లు పంపిణీ చేస్తున్న రమణ



మక్తల్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

నారాయణపేట రూరల్: అంతర్జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా శనివారం స్థానిక మినీస్టేడియం మైదానంలో అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చిన్నారులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రమణ మాట్లాడుతూ.. ప్రతి వ్యక్తి తన చిన్నతనం నుంచే ఆటలు ఆడటం ప్రారంభించి, చదువుతో సమానంగా క్రీడల్లో రాణించాలన్నారు. ఆటలు ఆడటం వల్ల శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎస్పీ బాలు ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, అరవింద్, నర్సింహులు, వసంత్, చంద్రశేఖర్, నారాయణ, గోపీచంద్, బాల్‌రెడ్డి, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

మక్తల్: అంతర్జాతీయ క్రీడదినోత్సవం సందర్భంగా పట్టణంలోని ఏకలవ్య స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు గోపాలం ఆధ్వర్యంలో శనివారం మినీస్టేడియం గ్రౌండ్ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. అనంతరం పీఈటీ గోపాలం క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు.. విద్యార్థులు చదువుతో సమానంగా క్రీడల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో ఏకలవ్య స్పోర్ట్స్‌క్లబ్ కార్యదర్శి అంబ్రేష్, పీఈటీలు రమేష్, దామోదర్, వెంకటేష్, స్వప్న, మధుప్రియ, మహేశ్వరి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీని నిర్వీర్యం చేస్తే ఉద్యమిస్తాం

ఆత్మకూర్: మహాత్మగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకాన్ని ఎత్తి వేసేందుకు కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్‌రాజు అన్నారు. శనివారం మండల పరిధిలోని దేవరపల్లిలో ఉపాధిహామీ కూలీలతో సమావేశమయ్యారు. పదేళ్లలో బీజేపీ ప్రభుత్వం ఉపాధిహామీకి బడ్జెట్‌లో నిధుల కేటాయింపును కుదిస్తూ.. వస్తున్నా రన్నారు. ఈ పథకాన్ని పూర్తిగా ఎత్తివేసేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నారని ఆరోపించారు.

దేశంలో మళ్లీ కమల వికాసమే..



మక్తల్‌లో పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న కొండయ్య

మక్తల్: గ్రామాల్లో బీజేపీ బలోపేతానికి ప్రతి కార్యకర్తలు కృషిచేయాలని రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యుడు కొండయ్య అన్నారు. శనివారం పార్టీ ఆవిర్భావదినోత్సవం సందర్భంగా మండలంలోని మాద్వార్ పార్టీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు.. ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాల్సిన అవసరముందని తెలిపారు. పాలమూరు ఎంపీ అభ్యర్థి డీకే అరుణను భారీ మెజార్టీతో గెలిపంచాలన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి బాల్‌రెడ్డి, బీజేపీ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడ కర్నిస్వామి, ఎంపీటీసీ బాల్‌రాంరెడ్డి, మల్లికార్జున్, నర్సింహారెడ్డి, డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, చంద్రశేఖర్, అనంపల్లికొండయ్య, ఎంపీటిసి రాంలింగప్ప, చందాపూర్ శేఖర్, అనంపల్లికొండయ్య పాల్గొన్నారు.

నర్వ: దేశంలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మళ్లీ కమల వికాసమేనని బీజేపీ మండల అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ జెండాను ఆవిష్కరించారు. దేశంలో బీజేపీ చేపట్టిన వివిధ సంక్షేమ పథకాలే మళ్లీ అధికారంలోకి తెస్తాయని వారన్నారు. కార్యక్రమంలో పెద్దింటి ఆంజనేయులు, అయ్యన్న, రవికుమార్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ధన్వాడ: మండలంలోని బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు.. మండల అధ్యక్షుడు మాకం సురేందర్ పార్టీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు.. దేశంలో బీజేపీ చేపట్టిన వివిధ సంక్షేమ పథకాలే మళ్లీ అధికారంలోకి తెస్తాయన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు ఉమేష్, గోపి, విజయ్‌కుమార్, బాల్‌రాజు, రాము, రాజు తదితరులు పాల్గొన్నారు.

మద్దూరు: బీజేపీ అవిర్భావ దినోత్సవాన్ని మండలంలోని రెనివట్లలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు.. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు మదన్ పార్టీ జెండాను ఎగురవేశారు. ఆయన మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి డీకే అరుణను గెలిపించడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు వెంకటేష్, హన్మంతు, ఆశన్న, లాలప్ప, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

కోస్గి: బీజేపీ అవిర్భావ దినాన్ని పురస్కరించుకొని శనివారం మండల కేంద్రంలోని ఘనంగా నిర్వహించారు. పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో పార్టీ జెండాను ఆవిష్కరించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం చేసి పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించేలా కృషి చేయాలని పలువురు నాయకులు సూచించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సీబీ వెంకటేష్, పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్, బీజేవైఎం నాయకులు రమేష్, జైపాల్, శ్రీనివాస్, దేవయ్య భాస్కర్ పాల్గొన్నారు.

కృష్ణా: మండలంలోని తంగిడిలో మండల బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో టిఫిన్ బైటక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ నాయకులు కొండయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ ప్రతి కార్యకర్త కృషిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసులు, సోమశేఖర్‌గౌడ్, కున్సి కుర్వబాల్‌రాజ్, నర్సప్ప తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ విజయంకోసం కృషిచేద్దాం..

ఊట్కూర్: ఎంపీ అభ్యర్థి డీకే. అరుణ గెలుపునకు అందరం కలిసికట్టుగా పనిచేద్దామని డీకే భరతసింహారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని బిజ్వార్, అవుసలోనిపల్లి, ఊట్కూర్, పగిడిమారి గ్రామాల్లో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రతి బూత్‌లో బీజేపీ అభ్యర్థికి భారీ మెజార్టీ ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి భాస్కర్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు భరత్, ఎంపీటీసీ హన్మంతు, నాయకులు శంకర్‌రెడ్డి, రమేశ్, కృష్ణయ్య గౌడ్, రఘువీర్, కృష్ణారెడ్డి, శేఖర్‌రెడ్డి, కొండన్‌గోపాల్, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కోస్గి నుంచి..



ధన్వాడనుంచి..



కృష్ణాలో..